## సాక్షి భావము మరియు సమభావ వారము - 2

**1. స్వమానము** – నేను బ్రహ్మాబాబా సమానంగా **సాక్షిద్రష్ట** ఫరిశ్తాను.

**2. యోగాభ్యాసం** –

1. నేను బ్రహ్మాబాబా సమానంగా డబుల్ లైట్ ఫరిశ్తాను... దేహభానము ఏ మాత్రమూ లేదు... ఎముకలు, మాంసము లేవు... ప్రకాశమే ప్రకాశము... నేను కూడా ప్రకాశ శరీరధారిని మరియు ఇతరులు కూడా ప్రకాశ శరీరధారులు... అవ్యక్త వతనం క్రిందకు వచ్చిందా అన్నట్లుగా ఉంది...
2. రోజంతటిలో అనేకసార్లు వతనానికి వెళ్ళి సంపూర్ణ బ్రహ్మాను చూడండి... వారి వద్ద కూర్చోండి... వారితో ప్రేమగా సంభాషించండి – 'ప్రియమైన బాబా! మీరు అవ్యక్త ఫరిశ్తాగా ఎలా అయ్యారు...? నేనూ అలా అవ్వాలంటే ఏ పురుషార్థం చెయ్యాలి? ఓ మధురమైన బాబా... ఓ ప్రియమైన బాబా... ఇప్పుడు నేను కూడా శీఘ్రాతిశీఘ్రంగా మీ సమానంగా అయ్యిపోతాను, ఇక కేవలం మనసులో ఇదే కోరిక ఉంది...'
3. రోజూ ఉదయం లేవగానే ఇలా అనుభవం చెయ్యండి – ఫరిశ్తానైన నేను ఈ దేహంలోకి పైనుండి వచ్చాను... నేను ఈ దేహంలోకి అవతరించిన ఫరిశ్తాను... నా ప్రతి అంగంనుండి పవిత్రమైన వైబ్రేషన్లు వస్తున్నాయి... పూర్తి సృష్టిని పావనంగా చేస్తున్నాయి...
4. తమ ఫరిశ్తా స్వరూపం ద్వారా వతనంలోకి వెళ్ళి స్వయాన్ని బాప్‌దాదా యొక్క సర్వశక్తుల కిరణాలతో ఛార్జ్ చేసుకోండి. తర్వాత ప్రపంచంలోని భిన్న భిన్న స్థానాలకు సకాశ్‌ను ఇవ్వండి.

**3. ధారణ - సాక్షిభావము**

– 'సాక్షిగా అయ్యి డ్రామాలోని ప్రతి దృశ్యాన్ని, ప్రతి ఆత్మ పాత్రను చూడండి, అప్పుడు ఎవరినైనా క్షమించగలరు. ఈ సాక్షి స్థితి డ్రామాలో హీరో పాత్రను వహించేందుకు సహకరిస్తుంది.'

– 'సాక్షి లేక ద్రష్ట స్థితి ఉన్నప్పుడే డ్రామా అనే ఢాలును లేక డ్రామా అనే పట్టాలపై ఉండి ప్రతి కర్మను చెయ్యగలరు. సాకార బ్రహ్మా బాబా యొక్క సంపూర్ణ స్థితికి ఇదే లక్షణము.' **– శివ భగవానువాచ**

**4. చింతన** -

– సాక్షిభావము అంటే ఏమిటి? ఏ ఏ విషయాలు మనల్ని సాక్షిగా అవ్వనివ్వవు?

– సదా సాక్షిభావములో ఉండాలంటే ఏమి చెయ్యాలి?

– సాక్షిభావం గురించి బాబా చెప్పిన మహావాక్యాలు ఏమిటి?

**5. తపస్వీల కొరకు** – ప్రియమైన తపస్వీకుల్లారా! ప్రియమైన బాప్‌దాదా మనకు ఎంతో కాలంనుండి మన సంపన్నత మరియు సంపూర్ణత కోసం డేట్ ఫిక్స్ చేసుకోమని చెప్తూ వస్తున్నారు. వారు మనకు అల్ప అవధుల హోమ్‌వర్కును ఇచ్చి సంపూర్ణత వైపుకు మనల్ని నడిపిస్తున్నారు. బాప్‌దాదా ఇచ్చిన హోమ్‌వర్కును ఎంత దృఢత్వంతో చేస్తున్నాము మరియు మన సంపూర్ణతను ఎంత సమీపంగా తెచ్చుకుంటున్నాము అనేది మన మీదే ఆధారపడి ఉంది. మరి రండి, మనం సంపన్నంగా–సంపూర్ణంగా అవ్వడానికి బాగా కృషి చేద్దాము.